# మోసాల రహస్యం

## గంటి రమాదేవి

కరుణ ఇంకా రాలేదు. ఏడు గంటలవుతోంది ఉదయం.

టీ బ్యాగ్ మరిగిన నీటిలోవేసి మూసివుంచాడు కీర్తి. కొంత సేపయిన తర్వాత కొంచెం పంచదార వేసి, పాలుపోశాడు. తయారయిన టీకప్పులో పోసుకుని "సిప్" చేశాడు. రుచిలేదు. చిరాగ్గా క్రింద పెట్టేశాడు.

బెడ్ రూములో నిలబడ్డాడు. కిటికీలోనుంచి చూశాడు. కీర్తి నర్సింగ్‌హోమ్ అండ్ హాస్పిటలు పెద్దగేటులోంచి ఎవరూరావడంలేదు. గేటుకు ఎడమప్రక్క ఓ.పి. క్లినిక్. కుడి ప్రక్క నర్సింగ్ హోమ్. నర్సింగ్‌హోమ్‌లో పేషెంట్లకు వేరే దారి వుంది. మెయిన్‌గేటులోనుంచి రావలసిన అవసరం లేదు. స్వీపర్ ఓ పి. క్లినిక్ అంతా తుడిచి బయటకు వచ్చాడు. వాడు తన కన్సల్టింగ్ రూములోకి వెళ్ళేడు. కరుణగాని, సుకుమార్ (ఫార్మాసిస్టు) గాని, అశోక్ (అసిస్టెంటు)గాని రాజయ్య (ప్యూన్) గాని ఆ తలుపులు తెరవాలి. నలుగురిలో ఎవరో ఒకరు తన దగ్గర తాళం చెవులు తీసుకుని వెళ్తారు. తన గది శుభ్రం అయిన తర్వాత ఏడున్నరకు ఓ.పి. అటెండు చేయడానికి తను వెడతాడు.

ఈ ఏర్పాటు మొదలయి ఆరు రోజులయింది. వారంరోజుల క్రితం వరకు స్వీపరే తాళాలు తీసుకువెళ్ళేవాడు. ఫ్రిజ్‌లో మందులతో బాటు వుంచిన "వైన్" బాటిల్సులో సరుకు మాయమవడంతోనే ఈ ఏర్పాటు మొదలయింది తలుపులు మొదటగా తీసి శుభ్రంచేసే వ్యక్తి స్వీపరే కనుక అతడే మొదటి అనుమానితుడు.

అయినా డాక్టరు కీర్తి ఫ్రిజ్‌లో "వైన్స్" "లిక్కర్సు" పోతూనే వున్నాయి.

* * *

కీర్తి నర్సింగ్ హోమ్ అండ్ హాస్పిటల్ ప్రశాంత వాతావరణంలో నెలకొని వుంది. చక్కగా వేసినతోట, శ్రద్ధతో పెంచిన చెట్లు, ఆరోగ్యవంతమైన, విశాలమైన ఆవరణ కీర్తి నర్సింగ్ హోమ్ అండ్ హాస్పిటల్‌కు ఎంతో పేరు తెచ్చాయి.

డా॥ కీర్తి చదువు పూర్తి చేసుకుని నర్సింగ్ హోము నిర్వహణలో తండ్రి ధర్మారావుకు తల్లి శకుంతలకు తోడ్పడుతున్నాడు. కీర్తి తల్లి తండ్రి ఈ హాస్పిటలు నిర్మించారు. కీర్తి కన్సల్టింగ్ రూములో వున్న ఫ్రిజ్‌లో వున్న "వైన్స్" ధర్మారావువి.

కీర్తి లిక్కర్సు తీసుకోడు. ఫ్రిజ్‌లో మద్యం మాయమవడం. తండ్రి మనసులో తానే ఆ "లిక్కర్సు" కాజేస్తున్నాననే అనుమానం రావచ్చు. కీర్తికి తాగే అలవాటులేదు. దానికో బలమైన కారణం వుంది. మద్యం పుచ్చుకోడం మగవాళ్ళ అలవాటని కీర్తి నిశ్చితాభిప్రాయం. ఆడవాళ్ళు మద్యం త్రాగకూడదని అతను అనుకుంటాడు. అయితే కీర్తి తండ్రితో బాటు తల్లికూడా మద్యానికి అలవాటుపడింది. ఎందుకో కీర్తి ఈ విషయంలో రాజీ పడలేక పోతున్నాడు. అయితే కీర్తికి ఒక సంతృప్తి. వాళ్ళిద్దరూ 'ఎడిక్ట్సు' కారు.

* * *

రాజయ్య తాళాలు తీసుకున్నాడు. స్వీపర్ని పిలిచి శుభ్రం చేయించాడు. బీడీ తాగుతూ బయట కూర్చున్నాడు.

ఏడున్నర గంటలకు తన క్వార్టర్సులో నుండి బయటకు వచ్చాడు కీర్తి.

లోపల కరుణ, సుకుమార్, అశోక్ తమ తమ పనులు చూసుకుంటున్నారు

కీర్తిని చూడగానే కరుణ కళ్లు మెరిశాయి. పరీక్షగా చూసింది. అయిదడుగుల పదంగుళాల పొడుగు, చెక్కినట్టున్న ఫీచర్సు, ఎత్తైన పాలభాగం, నల్లటి వత్తైన జుట్టు వెనక్కి దువ్వాడు. తెలివైన, చురుకైన కళ్లు. సన్నటి కట్ మీసం. శుభ్రమైన తెల్లటి బట్టలలో, ఆరోగ్యకరంగా, అందంగా కీర్తి వస్తూంటే తన పని మరచి చూస్తూ వుండిపోయింది. ఈ మెడికల్ ప్రొఫెషను సంవత్సరంలో మూడు వందల అరవై అయిదు రోజులు తీరికలేని పనే. ప్రతీ ఆదివారం క్లినిక్ సాయంత్రం పూట మాత్రం వుండదు.

కీర్తి కరుణను చూడగానే ఆగిపోయాడు. మళ్ళీ ఆదివారం ఎప్పుడు వస్తుందా అని లెక్క వేసుకున్నాడు. ఇంకా మూడు రోజులు. కరుణతో తనకు పరిచయం అయి రెండు సంవత్సరాలు అవుతుంది. కరుణ క్వాలిఫైడ్ అవునో కాదో తనకు తెలీదు. తను ఓ.పి చార్జి తీసుకునేసరికే కరుణ పని చేస్తూ వుంది. వచ్చిన కొద్ది రోజులలో తన ప్రొఫెషనల్ ఎక్యూమెన్‌తోను, ఓర్పుతోను, తనని ఆకట్టుకుంది. చూడగా చూడగా కరుణలో ఎన్నో సుగుణాలు కనిపిస్తూ వచ్చాయి. గుండ్రని మొహం కరుణది. మరీ లావు సన్నం కాని వళ్లు. నడుస్తుంటే చాలా గ్రేస్‌ఫుల్‌గా, పని చేస్తూంటే నాట్యం చేస్తున్నట్టు 'పోయిజ్‌డ్'గా వుండేది.

**కీర్తిని చూడగానే కరుణకళ్లు మెరిశాయి. పరీక్షగా చూసింది. అయిదడుగుల పదంగుళాల పొడుగు, చెక్కినట్టున్న ఫీచర్సు, ఎత్తయిన పాలభాగం, నల్లటి వత్తయిన జుట్టు వెనక్కిదువ్వాడు. తెలివైన చురుకైనకళ్లు**

"కరుణా. నువ్వు తెలుగు దానివా? లేక కేరళ దేశస్థురాలివా" ఒక రోజు కీర్తి అడిగాడు.

ఒక్క క్షణం బిత్తరపోయింది కరుణ.

"కంగారు పడకు. నీ జుట్టు వంకీలు తిరిగి కేరళ పిల్లల జుట్టులాగా వుంటుంది. అందుకే."

"నేను కంగారుపడింది అందుకుకాదు రిజర్వుడుగా వుండే మీరు ఇలా ప్రశ్నించడం విని." కరుణ నవ్వుతూ అంది

"ఇక మీదట రిజర్వుడుగానే వుంటాను, మామూలుగా అందరితో. నీతో మాత్రం కాదు".



కీర్తి హృదయంలో కరుణ స్థానం సంపాదించుకుంది, అలా...

కీర్తి కరుణల గురించి ధర్మారావుకు, శకుంతలకు తెలిసింది. కీర్తి పోస్టు గ్రాడ్యుయేట్ డాక్టరు. అతనికి తాము చెప్పవలసింది ఏమీ లేదనిపించింది వాళ్ళకు. అయినా కరుణను ఈసారి తమ కోడలుగా అర్హురాలా కాదా అన్న దృష్టితో చూశారు. వాళ్ళకు ఏ లోపమూ కనపడలేదు.

"ఈ ఆదివారం మనం మీ ఇంటికి వెళ్దాం కరుణా!" కీర్తి అన్నాడు.

"మా ఇంటికా? ఎందుకూ!" అడిగింది కరుణ.

"మీ అమ్మా, నాన్నని చూడదానికి వారి అనుమతి కావాలి కదా!"

"ఇన్నాళ్ళకు గుర్తుకొచ్చిందా!"

"సారీ"

"ఆ అవసరం లేదులెండి. మా ఇంట్లో నేను మా అన్నయ్య తప్ప ఎవరూలేరు. మా అన్నయ్య రాత్రిళ్ళు తప్ప ఇంట్లో వుండడు."

"అయితే మీ అమ్మా నాన్నా...?"

"అవును. అయిదేళ్ళవుతోంది"

* * *

ఎక్సరే వ్యూ ఫైండర్‌లో గుండె ఎక్సరే చూస్తూ వున్న, కీర్తికి ఫ్రిజ్‌లో లిక్కర్సు సంగతి గుర్తుకు రాగానే మనస్సు కలుక్కుమంది. తన దగ్గర పనిచేస్తున్న రాజయ్య, సుకుమార్, అశోక్ గుర్తుకు వచ్చారు. వీరి ముగ్గురికే అవకాశం వుంది. ఎక్కువ ఖరీదైన మద్యం కొనుక్కోలేక, చౌకబారు సరకు కొంతమంది తీసుకుంటే, ఇలా దొంగతనం కొంతమంది

చేస్తారు రాజయ్యకు తాగుడు అలవాటు వుంది. సుకుమార్ కూడా తాగుతాడు. అశోక్ మిలిట్రీలో పనిచేసి వచ్చాడు. అనుమానం లేదు అతనూ త్రాగుతాడు. వీళ్ళకి తగిన పాఠం చెప్పాలి.

కీర్తి పేథలాజికల్ లాబ్‌లోకి నడిచాడు. పార్టుటైము లాబ్ అటెండెంటు స్పూటమ్‌తో ఏ. ఎఫ్. సి (ఏసిడ్ ఫాస్టు బేసిలై) టెస్టు చేస్తూ వున్నాడు.

"నీ దగ్గర మెథిల్ ఆల్కహాలు వుందా?" కీర్తి అడిగాడు.

"వుంది, సార్!" లాబ్ అటెండెంటు చెప్పాడు.

"ఒక వంద సి.సి బాటిల్లోపోసి నాకివ్వు."

* * *

లాబ్ అటెండెంటు తెచ్చిన మెథిల్ ఆల్కహాలు, ఖాళీగా వున్న యు. బి. లేజర్ బాటిల్లో నాలుగోవంతు వరకుపోసి మళ్ళీ మూత పెట్టేశాడు కీర్తి.

మెథిలేటెడ్ ఆల్కహాలు శరీరానికి హాని చేస్తుంది. అది వెళ్ళిన మార్గమంతా కాల్చేస్తుంది. కొంత ఆల్కహాలును తీసివేసి, నీటితో నింపి మళ్ళీ పెట్టేశాడు, కీర్తి. ఇప్పుడు ప్రమాదంలేదు. అయితే అస్వస్థత వుంటుంది

* * *

మర్నాడు ఆత్రుతగా ఫ్రిజ్ తలుపుతెరచి చూశాడు. యు.బి. లేజర్ సీసా ఖాళీగా వుంది.

తనదగ్గర పనిచేస్తున్న రాజయ్య, సుకుమార్, అశోక్‌లలో ఎటువంటి మార్పులేదు. మామూలుగా పని చేసుకుపోతున్నారు.

అయితే పదకొండు గంటల ప్రాంతంలో అశోక్ వచ్చాడు పర్మిషను కోసం.

"చర్చికివెళ్ళాలి. సాయంత్రం షిఫ్టుకువస్తాను" అశోక్ అడిగాడు.

"చర్చికి ఆదివారం కదా వెళతారు" కీర్తి అడిగాడు.

"ఈరోజు పండుగ వుంది"

"ఏమిటీ క్రిస్‌మసా...క్రిస్‌మస్ డిసెంబరులో అనుకుంటా"

"శుభ శుక్రవారం గుడ్‌ఫ్రయిడే. స్పెషల్ సర్వీస్ వుంటుంది గుళ్ళో"

రెండోరోజు, మూడోరోజు యు. బి. లేజరు బాటిలో పోసిన డైల్యూటెడ్ మెథిల్ ఆల్కహాలు మాయమవుతూనే వుంది. కీర్తికి ఇది ఎవరు చేస్తున్నారనే విషయం అంతు పట్టడంలేదు. రేపు పథకం మార్చాలి అనుకున్నాడు.

ఆ ఆలోచన అసహ్యంగా తోచింది. అయినా కీర్తిలో పట్టుదల అలాచేస్తే దొంగ దొరకవచ్చు అన్న అభిప్రాయంవల్ల తను అనుకున్నది ఆచరణలో పెట్టాడు.

* * *

కరుణ పెట్టిన టీ త్రాగి కిటికీలోనుంచి చూస్తున్నాడు కీర్తి.

రాజయ్య తాళాలు తీసుకు వెళ్లాడు. సుకుమార్ వెళ్ళాడు తర్వాత. ఆ తర్వాత అశోక్.

ఈ ముగ్గురిలో ఎవరో వకరు వాంతి చేసుకుంటూ రావాలి!

ఊపిరి బిగపట్టి చూస్తున్నాడు కీర్తి.

"ఏమిటలా దీర్ఘంగా చూస్తున్నారు?" కరుణ అడిగింది.

"నిన్నే...మచ్చలేని నీ సౌందర్యం. గుండ్రటి నీ మొహం. మల్లెపూవులాటి తెల్లటి చీరలో చందమామలా...

అయోమయంగా చూస్తున్న కరుణను తల తిప్పి-చూశాడు కీర్తి.

"సారీ...కరుణా! నువ్వు ఇచ్చిన అద్భుతమైన టీ ప్రభావంలో నావిళ్ళు నేనే మరచిపోయా..






నేడో రేపో

"ఏమండీ! మా పిక్చర్ 'నిన్న మొన్న' ఎలావుంది?" అడిగాడు దర్శకుడు దామోదరం.

"నేడో రేపో అన్నట్లుంది" ఠక్కున చెప్పాడు థియేటర్ యజమాని పాపారావు.

—పి. ఆంజనేయులు (శింగనమల)

"డిస్పెన్సరీకి రావడం మరిచిపోకండి..."

"అలాగే"

అప్పుడు చూశాడు కీర్తి. రాజయ్య బయటకు వచ్చి 'తూ తూ' అనుకుంటూ కాలుతున్న బీడీ అవతల పారేశాడు.

* * *

పేషంట్లను చూస్తున్నంతసేపు, ఆందోళనగా ఇటు అటు తిరుగుతున్న రాజయ్యను ఒకకంటితో కనిపెడుతూనే వున్నాడు కీర్తి.

రద్దీ తగ్గిన తర్వాతే తనే పిలుద్దామనుకుంటూ వుండే రాజయ్యే వచ్చాడు.

చిన్నగా దగ్గి రాజయ్యే అన్నాడు.

"దొరా! మీకో విషయం చెప్పాలి!"

సుకుమార్. అశోక్ మిక్చర్సు కలుపుతున్నారు. స్టోరు రూములోంచి కరుణ మెడిసన్సు తీసుకురావడానికి వెళ్ళింది.

తనంతట తానే తప్పు వప్పుకుంటున్నప్పుడు ఇక దండించడం అనవసరం అనుకున్నాడు కీర్తి.

"చెప్పు..."

"కరుణమ్మ, అశోక్‌గాడి చెల్లెలంట!" మాయమయే లిక్కర్సు గురించి చెప్తాడనుకున్న రాజయ్య కరుణ సంగతి ఎత్తగానే, ఒక క్షణం అర్థం కాలేదు కీర్తికి

రెండు క్షణాల తేరుకుని, అన్నాడు కీర్తి.

"అయితే!"

"కరుణమ్మ కిరస్తానీ మతంది..."

రాజయ్య లాటి వాళ్ళకు ఇదో వింతయిన విషయం!

"రాజయ్యా! ఈ ఫ్రిజ్ మూతతీసి ఒక సీసా వుంటుంది తీసియ్యి"

డా॥ కీర్తికికూడా ఇది ఒక షాకే. తను ఇన్నాళ్లూ అనుకున్న కరుణా, ఈ కరుణేనా?



**అందంగా**

"అందంగా కనిపించుట ఎలా?" వెంటనే యాభై రూపాయలతో సంప్రదించండి" అంటూ ఓ ప్రకటన వచ్చింది.

వెంటనే శుభ యాభై కట్టి అప్లయిచేసింది.

"మీ కంటె తక్కువ అందం వున్న వాళ్ళతో · తిరగండి" తిరుగు టపాలో సమాధానం వచ్చింది.

—బి. వేణు (గుత్తి)

లినకెందుకు చెప్పలేదు? ఎందుకు దాచింది? తను వేరేమతం దానన్నటే తను తిరస్కరిస్తానని భయపడిందా? ఎంతో నిర్మలమయినదీ. నిజాయితీ పరురాలు అనకున్న కరుణ ఎందుకు మోసంచేసింది?

రాజయ్య ఫ్రిజ్ తలుపు తెరవలేకపోతున్నాడు.

"రాజయ్యా నువ్వు వెళ్లు" కీర్తి అన్నాడు ఎదురుగా వచ్చిన కరుణను చూసి, తలవంచుకు వెళ్ళిపోయాడు రాజయ్య.

* * *

"పరిశుద్ధాత్ముడైన ఆ ప్రభువు తనరక్తంతో లోకాలను ఎలా పావనం చేశాడో, అలాగే మనోజ్ఞమైన, మృధు మధురమైన వేణుగానంతో ప్రభు గిరిధారి లోకాలను పునీతం చేశాడని నేను భావిస్తాను ప్రతీ పండులో ఒకోరుచి, ఒకో ప్రత్యేకత. ప్రభువు చెప్పిన ప్రేమ, గిరిధారి చెప్పిన విశ్వప్రేమ ఆస్వాదింపతగ్గ మధుర ఫలాలు

ఈ విషయం దాచాలని నేననుకోలేదు. మతం అనేది ఒక అలవాటు. చిన్నప్పటినుంచీ అలవాటయినదే మంచి అలవాటు జీవితాంతం వున్నట్టే చెడుకూడా.

మతం అనేది మనమధ్య అడ్డుగోడైతే, నేను మీ జీవితంనుండి నిష్క్రమిస్తాను.

కళ్ళలో నీళ్లు నింపుకుని అంది కరుణ.

"కరుణా! మతం అనేది మన చిన్నప్పటి అలవాటు అని నేనూ వప్పుకుంటున్నాను. మతం మన మధ్య ఎటువంటి అడ్డంకీ తీసుకురాదు నేను ఇష్టపడేది మనిషిని మతాన్నికాదు."

"ధన్యురాల్ని"

"కరుణా! నాకు కొన్ని సెంటిమెంట్సు వున్నాయి. మూడు నా లక్కీనంబరు. శుభాలు. అశుభాలు. ఇటువంటి షాక్స్ నాకు ఒక్కొక్కటిగా రావు మూడు కలిసి వస్తాయి.

నేను మెడిసన్ చేరినకొత్తలో, మా హాస్టల్లో ఒకరోజు కిచెన్‌లో గొడవ అయింది. వార్డెన్‌మీద ఎవరో చెయ్యి చేసుకున్నారు. దురదృష్టవశాత్తు నేను ముందు వుండడంతో, క్రమశిక్షణ చర్యగా నన్ను ఒక సంవత్సరం డిబార్ చేశారు. ఇంటికి వద్దామని బస్సు స్టాండుకు వస్తూవున్నాను సైకిల్‌మీద. వెనుక నా సూటుకేసు పట్టుకుని కూర్చునివున్న స్నేహితుడు జారి క్రిందపడడం అతనిమీదనుంచి వెనుకనుంచి వస్తున్న లారీ పోవడం జరిగాయి సంవత్సరంపాటు డిబార్ అయానన్న బాధతోవున్న నాకు ఈ సంఘటన దిగ్భ్రాంతిని కల్గించింది. ఇదివరకే అనుభవం కాబట్టి ఈ మూడో విపత్తు ఏమిటోనని భయపడుతూ ఇంటికి వచ్చిన నాకు ఆ రాత్రే తార్కాణం దొరికింది. మేము బందిపోటు దోపిడీకి గురి అయ్యాం. ఏమీ మిగులలేదు. ఆ సంవత్సరం ఎలాగూ చదువు లేదు కాబట్టి, ఈ వూరొచ్చి స్థిరపడిపోయాం"

తర్వాత...

బేబిలర్ పరీక్షలు వ్రాస ఖాళీగా కూర్చోకుండా "పెర్నిషస్ ఎనిమియా" గురించి సరదాగా వ్రాసిన ఒక ఆర్టికల్ మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడింది. ఈ వార్త చెబుదామని, ఆ మెడికల్ జర్నల్‌తో నేను ఇంటికి వచ్చేసరికి అమ్మానాన్న చాలా సంతోషంగా వున్నారు. పోయినదనుకున్న బందిపోట్ల పాలయిన మా సొమ్ము కొంతవరకు మాకు దక్కింది.

పోస్టు గ్రాడ్యుయేట్‌లో సీటు రావడం చాలా కష్టం. అయితే నాకు జరిగిన మంచివల్ల మూడోది కూడా మంచి జరుగుతుందని అనుకున్నాను నా నమ్మకం నిజమైంది. ఇంటర్వ్యూతర్వాత నాకు ఎం. డి. లో సీటు దొరికింది. ఇది సెంటిమెంటనుకో, మూఢనమ్మకమనుకో, లాజిక్‌కు అందని ఏదో విషయం ఇది.

నువ్వు నేననుకున్న కరుణవు కావని తెలిసి షాక్ అయ్యాను. ఇది మొదటి రహస్యం. అశోక్ నీ అన్నగదా! ఎందుకు చెప్పలేదు?" కీర్తి అడిగాడు.

కరుణ భయంగా చూసింది.


"కీర్తి! ఇది నిజంగా రహస్యం. ఇది బయటపడితే అశోక్ జైలుకెళతాడు." ఎవరికీ చెప్పనని మాట ఇవ్వు"

"కరుణా! అది నువ్వు చెప్పేదానిమీద ఆధారపడి వుంటుంది" కీర్తి అన్నాడు గంభీరంగా.

"అశోక్ మిలిట్రీ "మెడికల్ కోర్" లో ఫార్మాసిస్టుగా పని చేసేవాడు. నాలుగేళ్ళ తర్వాత మా నాన్న పోయారు. నేనంటే అశోక్‌కు ఎంతో వాత్సల్యం, మిలిట్రీలో రెండు నెలల కంటె ఎక్కువ సెలవు దొరకదు. మిగిలిన పది నెలలు నాకు దూరంగా వుండలేక పారిపోయి వచ్చేశాడు. ఈ విషయం తెలిస్తే కోర్టుమార్షల్ అయి జైలుకెళతాడు."

"వాట్... అశోక్ మెడికల్ కోర్‌లో పని చేశాడా? ఎ ఫుల్లీ క్వాలిఫైడ్ మాన్ వర్కింగ్ యాజ్ మీనియల్, "దిసీస్ సర్‌ప్రైజింగ్..." సరే! ఇదీ రెండోది. ఆ మూడో రహస్యం ఏమిటో?"..."

* * *



ముందు కొన్నిరోజులు మెథిల్ ఆల్కహాలు తీసుకువెళ్ళి, ఆ తర్వాత ఎనాలిసిస్‌కు వచ్చిన సాంపిల్సు తీసుకువెడుతూంటే ఆశ్చర్యంగా వుంది లాబ్ ఎటెండరుకు డాక్టరు కీర్తి వీటితో ఏం చేస్తున్నాడు?

* * *

"కరుణా! నువ్వు నా దగ్గర దాచినట్లే నేనూ ఒక విషయం దాచాను నీ దగ్గర. నాకు మద్యం త్రాగే వాళ్ళంటే అసహ్యం. అయితే మా నాన్న త్రాగడం ఎలాగయినా భరిస్తాను. అయితే మా అమ్మ కూడా"

"కొన్ని రోజులుగా ఫ్రిజ్‌లో "లిక్కర్సు" ఎవరో తాగేస్తున్నారు. సీసాలు సీసాలాగే వుంటోంది. సరకు మాయమవుతోంది. ఇది క్రొత్తగా కనుక్కున్న విషయం. అందుకే ఆ త్రాగే వాళ్ళకు ఒక గుణపాఠం నేర్పాలనుకున్నాను. అయితే ఆ తర్వాత తాగుడంటే అసహ్యం కలిగేలా చేస్తే, కనీసం ఒక వ్యక్తిని అయినా మార్చినవాడను అవుతాననుకున్నా.

మొదట్లో, ప్రమాదకరమైన మెథిల్ ఆల్కహాలు ఖాళీ సీసాలోపోసి పెట్టాను. అది తాగిన వాళ్ళకు. లోపలి భాగాలన్నీ తినేస్తుంది. కంటి చూపు తగ్గుతుంది. లివరు, కిడ్నీస్ పాడైపోతాయి.

కాని ఇది అమానుషం అనిపించింది. అందుకే నీళ్ళతో బాగా డైల్యూట్ చేశాను. ఎక్కువసార్లు తాగితేగాని హాని జరగదు. అయినా ఈ చౌర్యం ఆగలేదు" వింటున్న కరుణ ముఖంలో రంగులు మారాయి.

"ఖాళీ సీసాతో విషం లాంటి పదార్థాన్ని నింపారా? దాని వల్ల కంటి చూపు తగ్గుతుందా?"

"అవును. కాని వారం తర్వాత అది మార్చాను. ఒకే ఒక రోజు నిన్న. ఈ వేళ ఇంకా నింపలేదు..."

మాట్లాడుతున్న కీర్తి వాలిపోతున్న కరుణ వైపు చూశాడు. ఫిరంగి గుళ్ళల్లా కరుణ మొన్న చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

"నాకు రెండు రోజుల నుంచి కంటి చూపు మందగిస్తోంది. "ఆప్తాల్మాలజీ"లో ఇది ఏ సింప్టమో చూడండి."

అయితే కీర్తి కరుణను అప్పుడనుమానించలేదు. ఎందువల్లనంటే కరుణ తన మనిషి! అనుమానం రాలేదు!

కరుణ తల్లి పోయిన తర్వాత కరుణ మత్తుగా పడి వుండేందుకుగాను ఆమె తండ్రి చేసిన అలవాటు మానలేకపోయింది. ఎన్నో రోజులుగా కరుణ "ఫ్రిజ్"లో మద్యం రహస్యంగా తీసుకుంటూ వుందన్న విషయం డాక్టర్ కీర్తికి తెలియదు.

కరుణకు, డా॥ కీర్తికి ఒకేసారి దిగ్భ్రాంతి కలిగించే విషయమిది.

"కరుణా! ఎంతో పాపం చేశాను. ఒక మనిషిని దురలవాటునుండి తప్పించాలనుకున్నాను. నా ఈ పాపానికి ప్రాయశ్చిత్తం లేదు." ఎంతో బాధ పడుతూ అన్నాడు డా॥ కీర్తి.

"డా॥ కీర్తి! చిన్నప్పటి అలవాటు మానలేకపోయాను. నన్ను క్షమించు." పెల్లుబికిన దుఃఖంలో కరుణ అంది.

"నిన్నటి, నిన్నటి... నిన్నటిది..."

"అదీ తాగాను... ఏమిటదీ ఆర్సెనికా?" కరుణ అడిగింది.

"కాదు. యూ...యూ. యూరిన్ శాంపిల్సు. పాథలాజీ లేబ్‌లోది... ఏంబర్ కలర్‌లో అచ్చు మెథిల్ ఆల్కహాలులా వుంటుంది..." పిడుగులు నెత్తిన పడినట్టయింది కరుణకు.

మద్యం మీద వ్యామోహం పెళ్ళున విరిగిపోయింది. బాత్రూములోకి పరుగెత్తి భళ్ళున వాంతి చేసుకుంది.

డా॥కీర్తికి మూడో రహస్యం తెలిసిపోయింది.

*



## నడవండి

ఓసారి ఓ పెళ్ళి గుంపు ఏ. జీస్ ఆఫీసు దగ్గర సిటీబస్ ఎక్కారు.

"నడవండి....నడవండి.... లోపలికి రండి...ఏం....లంబాడోళ్ళ పెళ్ళి కుమారుల్లా నడుస్తున్నారు?" అన్నాడు కండెక్టర్.

"ఏంటయ్యా నువు చెప్పేది; లంబాడోళ్ళు లంబాడోళ్ళు అంటున్నావు?" అన్నాడు కోపంగా పాసింజర్.

"ఇంతకీ నీకు ఏమయిందివయ్యా!" మళ్ళీ పుంజుకున్నాడు కండెక్టర్.

"అదేనయ్యా. నేనే ఆ లంబాడోళ్ళ పెళ్ళి కుమారుడివి..." అన్నాడు పాసింజర్.

—శివరాం రథోడ్ ఎన్. డి. (హైదరాబాద్)

పోటీ (బస్ కండెక్టరు పాసింజరు)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

నవ్వులు...... సెల్వరాజ్

